ప్రజాశక్తి

సోమవారం 6 నవంబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

చంద్రబాబుతో

రాష్ట్ర రాజకీయాలు కలుషితం

మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-నగరం




మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

చంద్రబాబు రాష్ట్ర రాజకీయాలు కలుషితం చేస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్ని కుట్రలు చేసినా సిఎం జగన్మోహన్‌రెడ్డి రథచక్రాల కింద నలిగిపోవడం ఖాయమన్నారు. చంద్ర బాబుతో పవన్ కళ్యాణ్ చర్చలు జరపడం చూస్తే సిఎం కావాలనుకున్న పవన్ కల్యాణ్ నేడు పూజారి పాత్ర పోషిస్తున్నాడని విమర్శించారు. ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు తెలుసని తెలిపారు. దొంగ ఓట్లను చేర్చి ఎలా లబ్ధి పొందడం తెలిపిందే చంద్రబాబేనని అని ఆరోపించారు. తన సొంత నియోజకవర్గం కుప్పంలో పక్క రాష్ట్రాల వారిని ఓటర్లుగా చేర్పించి లబ్ధి పొందింది చంద్రబాబేనని తెలిపారు. ఓటర్లను తొలగించే కర్మ తమకు పట్టలేదనాన్నరు. ఎంతమంది ఓటర్లు పెరిగితే తమకు అంత లాభమమన్నారు. అనారోగ్యంతో ఉన్నానని చెప్పి బెయిల్ తెచ్చుకున్న చంద్రబాబు రెండు గంటలసేపు పవన్ కళ్యాణ్‌తో జరిపిన ఏకాంత చర్చలు గురించి ప్రజలు గమనిస్తున్నారన్నారు. 2014లో అధికారం లోకి వచ్చినప్పుడు చంద్రబాబు ఇచ్చిన 600 వాగ్ధానాలలో ఎన్ని అమలు చేశారో చెప్పాలన్నారు. డ్వాక్రా మహిళల రుణమాఫీ, రైతు రుణమాఫీ, బెల్ట్ షాపుల రద్దు లాంటి హామీలు ఇచ్చి నెరవేర్చలేక పోయిన ఘనత చంద్రబాబుదని అన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన తర్వాత దగ్గుబాటి పురందేశ్వరి బిజెపి ముసుగులో తన బావ చంద్రబాబు రాజకీయ ఉనికిని కాపాడడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్‌టిఆర్ మరణానికి కారణమైన చంద్రబాబు గురించి అప్పట్లో నోరు మెదపలేని స్థితిలో ఉండి ఇప్పుడు చంద్రబాబును వెనకేసుకు రావడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపిపి చింతల శ్రీకష్ణయ్య, జడ్‌పిటిసి నాగమణి, సర్పంచులు ఇంకొల్లు రామకష్ణ, చందోలు దేవదాసు, జాఫర్, పిఎసిఎస్ చైర్మన్ మత్తి రవికుమార్, కంచర్ల సర్జనరావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతారాహిత్యంగా ఓటరు జాబితాలు

- తప్పులతడకలు..
- మరణించినవారికీ జాబితాల్లో స్థానం
- క్షేత్రస్థాయిలో రాజకీయఒత్తిళ్లతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫలితం
- గ్రామాల్లో రాజకీయంగా వివాదాలకు ఆజ్యం
- అధికారులదే తప్పిదం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో



చనిపోయిన వారి పేర్లతో ఉన్న ఓటరు జాబితా

జిల్లాలో ఓటరు జాబితాల్లో యంత్రాంగం బాధ్యతా రాహిత్యం తేటతెల్లమైంది. నిష్పక్ష పాతంగా వ్యవహరించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో రాజకీయ ఒత్తిళ్లకులోనై అనేక తప్పిదాలు చేశారు. దీంతో ఓటరు జాబితాలు తప్పులతడకగా మారాయి. వీటితో ఎన్నికలు జరపడం అంటే గ్రామాల్లో ఉద్రిక్తతలు, గొడవలు పెట్టడం తప్ప మరొకటి కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఓటర్ల ప్రక్రియలో ఆరుగురు బిఎల్‌ఓలను నిర్లక్ష్యం కారణంగానే కలెక్టర్ దినేష్‌కుమార్ సస్పెండ్ చేశారు. ఇంకా ఎంతమంది ఇదే దారిలో ఉన్నారన్నదీ ఆలోచించాలి. ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం. దీన్నే ఇపుడు అపహాస్యం చేసేలా అధికారులతీరు కనిపిస్తోంది. పాలనా వ్యవ హారాలు, ప్రభుత్వ పథకాల్లో ఎన్ని తప్పిదాలు చేసినా వాటిప్రాధాన్యతలు వేరుగా ఉంటాయి. ఎన్నికల్లో కీలకంగా ఉన్న ఓటుపైనే ఇలాంటి నిర్లక్ష్యం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటి వరకూ అధికారులు ఓటర్ల జాబితాల్లో పెద్దగా తప్పిదాలు జరిగేలా చేయలేదు. రాజకీయ ఒత్తిళ్లతో ఇతర కార్యక్రమాల్లో ఎన్ని తప్పిదాలు చేసినా ఎన్నికల వ్యవహారాలకు సంబందించిన వాటిల్లో భయంతోనే వ్యహరించేవాళ్లు. ఇపుడా పరిస్థితి లేకుండా పోయింది. సచివాలయ వ్యవస్థ వచ్చాక పాలనా వ్యవహారాల్లో క్షేత్రస్థాయిలోనూ పాలకపక్షం పాత్ర పరోక్షంగా అధికారులపైనా పెరిగింది. అంతా తాము చెప్పినట్లు వినాలనే భావన యంత్రాంగంపై పెంచారు.ఓటర్ల జాబితాలు తయారీలోనే అనేక విమర్శలు వచ్చాయి. వాలంటీర్లు మొదలు బిఎల్‌ఓలు వార్డుల్లో పాలకపక్ష నేతలు చెప్పినట్లుగానే విన్నారనే విమర్శలు లేకపోలేదు. అన్నీ పాలకపక్ష నేతల కనుసన్నల్లోనే జరిగాయనే చర్చ కూడా ఉంది. అందుకే జాబితాల్లో వారిపాత్రే కనిపించింది. వారి ప్రభావం స్పష్టమైంది. కొత్తగా ఓటు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలి. బూతుస్థాయిలో వెరిఫికేషన్‌చేసి సమాచారం సక్రమంగా ఉంటేనే చేర్చాలి. అదే విధంగా మరణించిన వారి వివరాలు కుటుంబాలనుంచి సేకరించివారి పేర్లు తీసేయాలి. అందుకు విధివిధానాలు కూడా ఉన్నాయి. ఇవి కూడా అమలు కాలేదు. జిల్లాలో మరణించిన వారి ఓట్లు సుమారు 30 వేలకుపైగానే జాబితాల్లో ఉన్నట్లు అంచనా. డబుల్ ఎంట్రీలు కూడా వచ్చాయి. తొలగింపుల్లోనూ భారీ అక్రమాలు జరిగాయి. పోలీసులు కొందరు రంగ ప్రవేశం చేశారు. పాలకపక్ష నేతలు చెప్పినట్లుగా సిఐ, ఎస్ఐలు సచివాలయ పోలీసులపై ఒత్తిడి చేసి వాలంటీర్లు, బిఎల్‌ఓలను మానటరింగ్ చేశారు. ఈ కారణంతో పర్చూరు నియోజక వర్గంలో ముగ్గురు పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం వేటు వేసింది. అక్కడ ఎమ్మెల్యే ఫిర్యాదుతో యంత్రాంగం కదిలింది. మిగతాచోట్ల వార్డుస్థాయి ప్రజాప్రతినిధులు ఒత్తిళ్ల ఉన్నాయి. ఏదేమైనా జాబితాల తయారీలో సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని స్పష్టమవుతోంది. ఇపుడు వీటిని తక్షణం సరిదిద్దాల్సి ఉంది. జాబితాలను రాజకీయ పార్టీలు పరిశీలిస్తున్నాయి. వార్డుల్లో వెరిఫికేషన్ మొదలైంది. ముందు ఎవరి ఓట్లు ఉన్నాయి? ఎవరివి తీసేశారు? కొత్త ఓట్లు వచ్చాయా?లేదా?రాజకీయపరమైన జోక్యం ఓటర్లపై ఎలా ఉందనేదానిపై పరిశీలన చేసు _న్నారు. ఈ పరిశీలనలోనే భారీగా మరణించిన వారి ఓట్లను గుర్తిస్తున్నారు. తొలగింపులకు తొలగింపులకు దరఖాస్తులు కొన్ని ▸ 2లో

ప్రజారక్షణ భేరి

బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15న విజయవాడలో నిర్వహిస్తున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు పిలుపు నిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం ఒంగోలు నగర కమిటీ సమావేశం చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూనాటి మాట్లాడుతూ దేశంలో మోడీ అనుసరిస్తున్న విధానాలతో పేదలు, కార్మికులు, రైతులు అనేక రకాల సమస్యలను ఎదుర్కొం టున్నారన్నారు. పెరుగుతున్న ధరలు, మోయలేని భారాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపు తున్నాయన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ,ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ప్రత్యామ్నాయ విధానాల్ని రూపొందించి బస్సు యాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు తెలియ జేస్తున్నామన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని ఓడించండని ఆ పార్టీకి కొమ్ము కాసే పార్టీలను వ్యతిరేకించాలన్నారు. బిజెపికి రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు వంత పాడటం మానుకోవాలన్నారు. విభజన చట్టంలోని ఏపీకి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్ తదితర ఒక్క అంశాన్ని కేంద్రం నెరవేర్చకుండా కాలయాపన చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, నిర్బంధ విధానాలపై పోరాడాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు . చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 7న ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర ఒంగోలుకు వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్ ఫ్లై ఓవర్ నుంచి ప్రదర్శన కొత్త కూరగాయల మార్కెట్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ. గఫూర్, ▸ 2లో

మెనూ ప్రకారం ఆహారం అందించాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ రోడ్డులో గల బిసి-2 హాస్టల్‌ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతిలు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని టాయిలెట్లు, విద్యార్థులు ఉండే గదులు, పరిసరాలను పరిశీలించారు. హాస్టల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా, మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ లేకపోవడంతో ఆరా తీయగా సెలవులో ఉన్నట్లు సిబ్బంది మున్సిపల్ చైర్మన్‌కు తెలిపారు. హాస్టల్ గదుల్లో వెలుతురు సక్రమంగా లేకపోవడంతో అదనంగా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న ఫ్యాన్ల స్థానంలో నూతన ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, హాస్టల్ పరిసరాల్లో చెత్త వ్యర్థాలు లేకుండా పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

మీడియా సంస్థలపై దాడులు సరికాదు : జెవివి

ప్రజాశక్తి-చీమకుర్తి

మీడియా సంస్థలపై దాడులు చేయడం, కేసులు పెట్టడం ప్రజాస్వామ్యంలో సరైనపద్ధతి కాదని జెవివి జిల్లా నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక దాచూరిరామిరెడ్డి భవనంలో ఉద్యోగ, కార్మిక,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మీడియా-ప్రజాస్వామ్యంపై దాడులు అనే అంశంపై ఆదివారం స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయుడు దోమల పుల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాలకులు ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేసేందుకు మీడియా సంస్థలపై దాడులు చేయడం దారుణమన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి నష్టమని తెలిపారు. ఇటీవల న్యూస్‌క్లిక్ కార్యాలయంపై దాడులు చేసి జర్నలిస్టులపై కేసులుపెట్టినట్లు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో స్వతంత్రంగా నిలబడే మీడియా సంస్థలపై దాడులు, కేసులు పెట్టడం దుర్మార్గమని తెలిపారు. ఈ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి చలువాది శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు పూనపాటి వెంకటరావు,బి.ఓబులేషు,ఇ.నాగయ్య,యోహాన్, జెవివి నాయకుడు వి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.



:మాట్లాడుతున్న జెవివి జిల్లా నాయకులు నల్లూరివెంకటేశ్వరరావు

బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి

బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బీసీలు అన్ని రంగాలలో రాణించి రాజ్యాంగా దిశగా పయనించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసన శంకరరావు పేర్కొన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా, ఒంగోలు నగర కమిటీ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమన్వయ కర్త గోనుగుంట బ్రహ్మానంద శర్మ సిద్ధాంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శంకరావు నూతన కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బలగాని ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ నాగరాజు, ఒంగోలు నగర అధ్యక్షుడిగా మోతె భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పోతులూరి శివ బ్రహ్మచార్యులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా షేక్ అజీజ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా దోమల పుల్లయ్య, అధికార ప్రతినిధిగా పోతుగంటి శివనాగరాజు, మహిళా అధికార ప్రతినిధిగా దేవరంపాటి శ్రీదేవి, సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా అలుగుపల్లి శివకృష్ణ, ఒంగోలు నగర కోశాధికారిగా పాలెపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా షేక్ షఫీ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నాగరాజు, పాశం వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ

మల్లవరం ప్రాజెక్టు సందర్శన

దర్శి : విద్యార్థులు విజ్ఞానం కోసం మల్లవరం ప్రాజెక్టును సందర్శించినట్లు తూర్పు వెంకటాపురం ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ తిరుపతిరెడ్డి తెలిపారు. తూర్పు వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మల్లవరం ప్రాజెక్టును క్షేత్ర పర్యటన చేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి పద్మావతి దేవాలయాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న తెలుగుతల్లి విగ్రహం గురించి విద్యార్థులకు తెలియజేశారు.

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

పీసీపల్లి: ఈ నెల 8న సామాజిక సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయాలని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. వైసిపి కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన కనిగిరికి బస్సు యాత్ర వస్తుందని అన్నారు. ఈ బస్సు యాత్రకు మండలంలోని అధిక సంఖ్యలో వైసిపి అభిమానులు ప్రజాప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీపల్లి సర్పంచి మరియమ్మ, మురుగుమ్మి ఎంపీటీసీ చెరుకూరి సతీష్, ఎంపీపీ అత్తాల జపన్యా, శీలం సుదర్శనం, మేకల మాల్యాద్రి, వై మోహన్‌రెడ్డి, మాలకొండయ్య, మహేష్ నాగ్ పాల్గొన్నారు.

బాధ్యతారాహిత్యంగా ఓటరు జాబితాలు

(మొదటిపేజీ తరువాయి)

చోట్లభారీగా అందడంపైనే అనుమానాలు పెరిగాయి. గత ముసాయిదా కన్నా ఈసారి ఓట్లు తగ్గాయి. కారణాలు ఏమిటనేదీ స్పష్టత లేదు. ఈఏడాది జనవరిలో 17,86,603 ఓట్లు ఉండగా గత నెల27న విడుదల చేసిన జాబితాలో 17,80,145 ఓట్లు ఉన్నాయి. గతంతో పోలిస్తే 6,458 ఓట్లు తగ్గాయి. ఈ తగ్గిన ఓట్లు ఏ కారణాలతో ఉన్నాయనేదీ స్పష్టత లేదు. ఇక కరోనా సమయంలో మరణించినవారి ఓట్లు ఎక్కువ శాతం జాబితాల్లో తిరిగి యథాతథంగా ప్రచురణ అయ్యాయి. ఇక ఎటూ తేల్చకుండా అంటే అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులు 53,600 ఉన్నాయి. అందులో తొలగింపులకు సంబంధించినవి 12,863 ఉన్నాయి. వీటిని పాలకపక్షం నుంచే ఇచ్చారనే అను మానాలున్నాయి. పర్చూరు నియోజకవర్గంలో అధికారులపై వేటు పడటంతో వీటిని అలాగే పెండింగ్‌లో ఉంచారని సమాచారం. ఇంకా బదిలీలు,చేర్పులు వంటివి పెండింగ్‌లో ఉన్నాయి.దరఖాస్తుల వెరిఫికేషన్ సజావుగా సాగడం లేదనే విమర్శలు వస్తూనే ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే జాబితాల్లో తప్పిదాలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా యంత్రాంగం ఈ తప్పిదాలపై దృష్టిసారించాలి. లేకుంటే ఎన్నికల్లో ఈ తప్పిదాలే వివాదాలకు దారితీస్తాయి.గ్రామాల్లో ఉద్రిక్తతలకు అవకాశం కల్పిస్తాయి. దొంగ ఓట్లు నివారించాలి. ఓట్ల గల్లంతనే మాట లేకుండా చూడాల్సిన అవసరం ఉంది.

ప్రజా రక్షణ భేరి

బహిరంగసభను జయప్రదం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర్ రెడ్డి, డి.రమాదేవి, వి.కష్ణయ్య, కె. ఉమామహేశ్వరరావు, ఎం.భాస్కరయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారన్నారు. సభలో నగరంలోని ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. జిల్లాలో ఫ్లోరిన్ సమస్యను పరిష్కరించి రక్షిత మంచినీరు అందించాలని, యూనివర్సిటీని నిర్మించాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలన్నారు. జిల్లా అభివద్ధికి పదివేల కోట్లు రూపాయలు కేటాయించాలన్నారు. సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని అభివద్ధి చేయాలన్నారు. దోమలు, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతిరోజు మంచినీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, సిపిఎం నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు

ఎపిడబ్ల్యుజెఎఫ్ వార్షికోత్సవం

ఒంగోలు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొట్టిపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శక్తి సదన్‌లో ఆశ్రయం పొందుతున్న మహిళలకు అన్నదానం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.భక్తవత్సలం, జిల్లా అధ్యక్షుడు గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎపిడబ్ల్యుజెఎఫ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం గత 16 సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా అభ్యుదయ సమితి నాయకురాలు టి.అరుణ, సీనియర్ జర్నలిస్ట్ ఎ. సువర్ణ రాజు , ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కోశాధికారి ఎల్.రాజు, కమిటీ సభ్యులు శ్రీధర్, వి. కోటయ్య, సురేష్, ఎస్. సురేష్ కుమార్, ఎంసిఎఅధ్యక్షుడు వి.నాగేశ్వరరావు,కెమెరామెన్లు సుబ్బారావు, నాగేంద్ర, శివ, శక్తి సదన్ ప్రిన్సిపల్ శాంతి లత పాల్గొన్నారు.

టిడిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి-పిసిపల్లి

నేరేడుపల్లి గ్రామంలో కనిగిరి ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా నందిగామలో జరిగిన ఎస్సీలపై దాడులకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం దగ్గర నేరేడుపల్లి గ్రామ నాయకులు ప్రజలతో కలిసి పిసిపల్లి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుపల్లి సర్పంచ్ పళ్ల మల్లికార్జున, టిడిపి నాయకులు కసిరెడ్డి హనుమారెడ్డి, బి ఎబినేజర్, వై నాగేంద్రబాబు, మూల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ ప్రారంభం

ప్రజాశక్తి-పొదిలి

ముఖ్యమంత్రి జగన్ సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పొదిలి మున్సిపాలిటీ పరిధిలోని మాదాలవారి పాలెం గ్రామంలో జగనన్న కాలనీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలనలో ముఖ్యమంత్రి జగన్‌ది చెరగని ముద్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెకెమిట్ల ఎంపిపి మూరబోయిన మురళీకృష్ణ యాదవ్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్యదర్శి కెవి రమణారెడ్డి, పొదిలి, కెకెమిట్ల మండల కన్వీనర్లు హనీమూన్ శ్రీనివాసరెడ్డి, మోరా శంకర్‌రెడ్డి, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాల ఈశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెమ్మని ఓంకార్ యాదవ్, వైసిపి యూత్ నాయకులు గుంటూరు పిచ్చిరెడ్డి, గ్రామ నాయకులు గోరే వెంకటేశ్వర్‌రెడ్డి, సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, కొనకనమిట్ల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, నాసర్‌రెడ్డి, చిమట నర్సారెడ్డి పాల్గొన్నారు.

8న మండల సమావేశం

దర్శి : ఈనెల 8న తాళ్లూరు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ యుగకీర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ తానికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ప్రమాదంలో గాయపడ్డ యువకుడు

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-పర్చూరు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన పర్చూరు నుంచి చీరాల వెళ్ళే రహదారిలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. చీరాలకు చెందిన కుమార్ ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళుతూ అదుపు తప్పి రోడ్డుపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో కుమార్ కాలుకి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని 108 వాహనంలో గుంటూరుకు తరలించారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరం

కొత్తపట్నం : కొత్తపట్నంలోని శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం శిబిరం నిర్వహించారు. 160 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ కష్ణ మాట్లాడుతూ తను పుట్టిన కొత్తపట్నం గ్రామంలో సొంత ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి నెల మొదటి ఆదివారం శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ కరెస్పాండెంట్ కోటేశ్వర రావు, డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ మహేంద్ర కుమార్ వర్మ, డాక్టర్ ప్రదీప్ వర్మ, గ్రామీణ వైద్యులు వీరరాఘవరావు, సుబ్రహ్మణ్యం, పట్టపు ప్రకాశం, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, రవి, నాగరాజు, వంశీ, మాల్యాద్రి, పున్నయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలి

ఒంగోలు కలెక్టరేట్ : ఉపాధ్యాయులందరికీ ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ సంక్షేమ బోర్డు జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ సంక్షేమ బోర్డు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.కేశవరాజు నివేదికను సమర్పించగా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ యుటిఎఫ్ సంక్షేమ పథకం 1994 నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో ఉండి సభ్యులు మరణిస్తే రూ.1,50,000 సంఘీభావ విరాళంగా కుటుంబానికి చెల్లిస్తామన్నారు. కొత్తగా చేరిన ఉపాధ్యాయుల దరఖాస్తులను ఆమోదించటం, చనిపోయిన ఉపాధ్యాయులకు సంఘీభావ విరాళాలు ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఒవి. వీరారెడ్డి, ఎస్.రవి, వీరాంజనేయులు, ఎస్‌కెజ అబ్దుల్ హై, జి.ఉమామహేశ్వరి, సీనియర్ నాయకులు కె.ఆదినారాయణ, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

పట్టు పురుగుల పెంపకంతో అధిక లాభాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పట్టు పురుగుల పెంపకంతో అధిక దిగుబడుల సాధనతో పాటు లాభాలు ఆర్జించవచ్చని పట్టుపరిశ్రమ శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ పి.అరుణకుమారి తెలిపారు. మండలంలోని బోడపాడు గ్రామంలో పట్టుపురుగుల పెంపకం గహాన్ని ఆదివారం పరిశీలించారు. పురుగుల పెంపకంపై రైతు పోతిరెడ్డి రామాంజనేయులురెడ్డి అవలంబిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతు సాగు చేస్తున్న మల్బరీ తోటను అధికారులతో కలిసి పరిశీలించి అధిక దిగుబడి సాధించేందుకు రైతుకు పలు సలహాలు సూచనలను తెలియజేశారు. మల్బరీ ఆకు నాణ్యతను, పట్టుపురుగుల పెంపకం విధానాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మార్కాపురం పట్టణంలోని పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో రైతులతో జరిగిన సమావేశంలో పాల్గొని రైతులకు పలు సలహాలు, సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ అనంతపురం డైరెక్టర్ శ్రీనాథ్, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి సుజయ్‌కుమార్, మార్కాపురం ఏడి నారాయణరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న అరుణకుమారి

బస్సు యాత్రను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉడుముల శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మార్కాపురంలో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం మండలంలోని గొట్లగట్టులో వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురంలో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు అన్ని గ్రామాల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజానీకాన్ని సేకరించి బస్సుయాత్రలో పాల్గొనేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ, జెడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, చిన్నారికట్ల, రేగడపల్లి సొసైటీ అధ్యక్షులు ఉడుముల కాశిరెడ్డి, కే వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీలు గోనుగుంట్ల శ్రీనివాసులు, యు వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాల గురవయ్య, నాయకులు సీసీకేఆర్ శ్రీనివాసులు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కాలనీలో రహదారులు, నీటి సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాగులవరం రోడ్డులోని విశ్వబ్రాహ్మణ కాలనీలో రహదారులు నిర్మించాలని, తాగునీటి అవసరాల కోసం బోరు నిర్మించాలని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణకు ఆ కాలనీ వాసులు ఆదివారం విజ్ఞప్తి చేశారు. కాలనీ అంతా గుంతలమయం అయ్యిందన్నారు. వర్షాలు కురిసిన సమయంలో నడవడానికి వీలుపడదన్నారు. కాలనీ సమీపంలో కొచ్చర్లకోట కాలువ ఉందని, దానికి ఇరువైపులా చిల్లకంప పెరిగిందన్నారు. దాన్ని తొలగించాలన్నారు. పాములు, తేళ్ళ ఇళ్లలోకి రావడంతో జనం భయపడుతున్నారని వివరించారు. గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నా... నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు వాపోయారు. నాగులవరం రోడ్డులో గుండ్లకమ్మ నది ఒడ్డున మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డి చొరవతో విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రం (స్మశానవాటిక) కోసం కొంత స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. విశ్వబ్రాహ్మణులు సనాతన, వైదిక ధర్మాలు పాటిస్తూ దహన సంస్కారముల పిదప అక్కడే స్నానాదులు ముగించుకునే సాంప్రదాయం ఉన్నది. అక్కడ నీటి వసతి లేనందున బోర్ పాయింట్ వేయించి మోటార్ బిగించి నీటి వసతి కల్పించాల్సిందిగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రహ్మంగారి గుడి కమిటీ అధ్యక్షులు గుంటూరు శివ నాగేంద్ర కుమార్, విశ్వబ్రాహ్మణ కాలనీ అధ్యక్షులు బంగారు మల్లికార్జున, గౌరవ అధ్యక్షులు బార్లకుంట విశ్వరూపాచారి పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

వైపాలెంలో మోస్తారు వర్షం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పట్టణంలో ఆదివారం సాయంత్రం ఒక మోస్తారు వర్షం కురిసింది. మొన్న కురిసిన వర్షానికి రైతులు పొలాల్లో బలం మందులు చల్లుకుంటున్నారు. మరికొందరు రైతులు మిర్చిలో చావు మొక్కలు వేసుకుంటున్నారు. ఈ క్రమంలో కురిసిన వర్షం కొంత మేరకు ఉపయోగరంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. ముఖ్యంగా బొప్పాయి, అరటి, మిర్చి, కంది, పత్తి పంటలకు ఈ వర్షాలు కొంత జీవం పోస్తాయని మురారిపల్లి రైతు రమణారెడ్డి తెలిపారు. అయితే రెండు, మూడు వర్షాలు గట్టిగా పడితేనే రబీలోనైనా పంటలు వేసుకోవడానికి అవకాశం ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లేకుంటే రబీలో కూడా పంటలు వేయడం కష్టమేనని రైతులు పేర్కొంటున్నారు.

మోటుమాలలో 'జనం కోసం జనార్ధన్'

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం గుండమాల గ్రామంలో జనం కోసం జనార్ధన్, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైనట్లు తెలిపారు. వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచి సిఎం జగన్ రాక్షస ఆనందం పొందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ద్వారబాకుల శ్రీను వాసుల రెడ్డి,గుండమాల గ్రామ అధ్యక్షుడు ఆర్.బాబులు, నాయకులు చలపతి, ఫణీంద్ర బండారు మదన్ , అజీమ్ మున్నీ , రాజశేఖర్ ,రాంబాబు. మాజీ ఎంపీపీ నరసమ్మ, పద్మ ,దుర్గ , గేనం సుబ్బారావు, పి. ప్రసాద్ మేడా సుబ్బారావు , బలగాని వెంకటేశ్వర్లు, నారాయణ,జక్రయ్య ,సింగరి శ్రీను, కొల్లూరి చంద్ర బాబు పాల్గొన్నారు



మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

రోడ్డు ప్రమాదంలో పాస్టర్‌కు గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు.

రెండు బైకులు ఎదురుగా ఢీకొన్న ప్రమాదంలో, ఒక పాస్టర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం మధ్యాహ్నం పంగులూరు-ముప్పవరం రోడ్డులో జరిగింది. ఈ ప్రమాదంలో తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన పాస్టర్ పాలపర్తి హరిబాబు తలకు తీవ్ర గాయాలు కావడంతో, ఆయనను ఒంగోలులోని సంఘమిత్ర ఆసుపత్రికి తరలించారు. హరిబాబు తన భార్య రాహేలమ్మను తీసుకొని మోటార్ బైక్‌పై ముప్పవరం వెళుతున్నాడు. అయితే వీరి బైకు పంగులూరు దాటి, రెండవ వాగు దాటుతుండగా, ఎదురుగా అద్దంకి మండలం కోటికలపూడి గ్రామానికి చెందిన సరవ హనుమంతరావు పూటుగా మద్యం సేవించి, అతివేగంగా మోటార్ బైక్ నడుపుతూ హరిబాబు మోటార్ బైక్‌ను టీ కొట్టాడు. ఈ ప్రమాదంలో హరిబాబు తలకు తీవ్ర గాయం అయింది. స్థానికులు 108కు సమాచారం అందించడంతో ఒంగోలులోని సంఘమిత్ర ఆసుపత్రికి తరలించారు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇరు గ్రూపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-కొండపి

భూమి వివాద సంఘటనలో జరిగిన కొట్లాటలో ఇరు గ్రూపులపై కొండపి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఎస్ఐ. నాగరాజు తెలిపిన వివరాల మేరకు గుర్రపడియ గ్రామానికి చెందిన మారెడ్డి సుబ్బారెడ్డి, పెట్లూరు గ్రామానికి చెందిన కొల్లూరి హరిబాబులకు తాటాకులపాలెంలోని చెరువువద్ద ఉన్న వ్యవసాయ భూమి విషయంపై గొడవ జరిగి కొట్లాట జరిగింది. ఈ సంఘటనలో కొల్లూరి హరిబాబు తను సోదరుడు అయిన కొల్లూరి చెంచురామయ్య అను వారలు కలిసి సుబ్బారెడ్డిపై దాడిచేయడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. సుబ్బారెడ్డి పిర్యాదు మేరకు వారిరువురిపై కేసు నమోదు చేసి వైద్య నిమిత్తం కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొల్లూరి హరిబాబు మారెడ్డి సుబ్బారెడ్డి, గుమ్మళ్ళ నరసింహం ఇద్దరు కలిసి తనపై దాడిచేశారంటూ పిర్యాదు చేయగా ఆ మేరకు వారిరువురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ బోల్తా.. తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

టైర్ పేలి లారీ బోల్తా పడిన ఘటన మార్టూరులోని ఎక్స్‌ప్రెస్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఆదివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. లారీ ముందు వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు కథనం ప్రకారం.. తెలంగాణా రాష్ట్రం వరంగల్ పట్టణానికి చెందిన లక్ష్మణ్ చెన్నై నుండి మినీ జెసిబిని తన ఐషర్ లారీలో లోడు చేసుకొని భద్రాచలం వెళుతున్నాడు. ఈక్రమంలో మార్టూరులోని ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఉన్న బ్రిడ్జిపై గుండా లారీ వెళుతుండగా ఒక్క సారిగా వెనుక టైర్ పేలి లారీ అదుపు తప్పి బోల్తాపడింది. సమాచారం అందుకున్న ఎస్ఐ లారీలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీసి స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బ్రిడ్జిపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండ చర్యలు తీసుకున్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తర్లుపాడు

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు జాతీయ రహదారి పక్కన శనివారం రాత్రి చోటు చేసుకుంది. తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్ తెలిపిన వివరాల మేరకు.. మృతుడి పేరు బాలయ్య అని, కలుజువ్వలపాడు ప్రధాన రహదారి పక్కనే గల మొబైల్ క్యాంటీన్‌లో పనిచేస్తూ, శనివారం రాత్రి సమయంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. బాలయ్యను మూడు రోజుల క్రితం కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన మొబైల్ క్యాంటీన్ నిర్వాహకుడైన ఉమ్మారెడ్డి వెలిగొండారెడ్డి తన క్యాంటీన్లో వంట మాస్టర్‌గా పని చేసేందుకు గుంటూరు గాంధీ పార్క్ సమీపం నుంచి తీసుకొచ్చినట్లు తెలిపారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు. మృతుడు మరణించిన సమయంలో గోధుమ రంగు కలర్ జీన్స్ ప్యాంటు, నీలిరంగు టీ షర్టు ధరించినట్లు తెలిపారు. వివరాలు తెలిసినవారు తర్లుపాడు పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించారు.


ఎన్ఎస్ఎస్ అధికారిణికి అవార్డు అందజేస్తున్న ఎవిఎయు

ఎన్ఎస్ఎస్ ఆఫీసర్‌కు అవార్డు

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి కళ్యాణి ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ స్థాయి బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి శ్రీనివాసరావు విలేకరులకు ఆదివారం తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంతో పాటు విస్తృతంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కళాశాల నాలుగో యేడాది విద్యార్థిని పి హైందవి, వై లక్ష్మీతులసి బెస్ట్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అవార్డును అందుకున్నారని తెలిపారు. అవార్డులు అందు కున్న ప్రోగ్రామ్ ఆఫీసర్, విద్యార్థులను కళాశాల ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ కె కృష్ణకుమారి, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా కళాశాల మూడో ఏడాది విద్యార్థిని ఏ స్వాతి, ఆర్‌డి క్యాంప్‌నకు ఎంపిక కావడం పట్ల బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమం లో సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు, ఓ శ్రీదేవి, మహలక్ష్మి, జి వెంకటేశ్వరీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనగాని ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - చెరుకుపల్లి


సహాయం అందిస్తున్న నేతలు

ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ చెరుకుపల్లిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం మండలంలోని గుల్లపల్లి, చెరుకుపల్లి గ్రామాల్లో ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ ఆదివారం పర్యటించారు. వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొని కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందజేశారు. చెరుకుపల్లికి చెందిన మండూరి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో ఆయనకు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దివి రాంబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు నాగుల పున్నారావు, కందుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


ఆమంచి, అన్నంను సత్కరిస్తున్న ఆలయ ప్రతినిధులు

భోజనశాలలు ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని శ్రీ కనక నాగవరపు అమ్మవారి దేవస్థానంలో భోజన శాలను ఆదివారం ప్రారంభించారు. బాపట్లకు చెందిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ దేవస్థానం ప్రాంగణంలో రూ.25లక్షలతో నూతనంగా నిర్మాణం చేసిన 4భోజనశాలలు ప్రారంభం చేశారు. గత సంవత్సరం దర్శనం కోసం వచ్చి భక్తులు కోరిక మేరకు ఆయన స్వయంగా రూ.25లక్షలు విరాళం ప్రకటించారు. వెంటనే శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇప్పుడు పూర్తి చేసి ప్రారంభం చేశారు. ఆలయ సంప్రదాయం మేరకు ముందుగా దర్శనం చేసిన అనంతరం కమిటీ మాజీ చైర్మన్ భానుమూర్తి, ఈఓ జీవీఎల్ కుమార్, మాజీ ధర్మకర్త బండ్ల బాబు ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, కంది అంజిరెడ్డి, నామ శ్రీను, ప్రవీణ్ కుమార్, నరేంద్ర, జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కొమ్మూరు ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలి

సిపిఎం జీబు జాతాలో నాయకుల డిమాండ్


వేటపాలెం జీబుజాతాలో మాట్లాడుతున్న సిపిఎం కొండయ్య

ప్రజాశక్తి - వేటపాలెం

కొమ్మూరు ఆయకట్టు వరి పొలాలకు తక్షణమే నీళ్ల ఇచ్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు పి కొండయ్య డిమాండ్ చేశారు. ప్రజారక్షణభేరి సిపిఎం బస్సు యాత్ర ఈనెల 8న చీరాల వస్తున్న సందర్భంగా ఆదివారం జీబుజాత నిర్వహించారు. ప్రజా సమస్యలే అజెండాగా ప్రజారక్షణభేరి సిపిఎం బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీరాల గడియార స్తంభం సెంటర్లో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. చీరాల, వేటపాలెం, చిన్నగంజాం, ఇంకొల్లు ప్రాంతాలలో పర్యటిం చారు. సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన కొమ్మమూరు కాల్వ ద్వారా చివరి ఎకరాకు కూడా సాగునీళ్ల ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వాన్పిక్ భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని కోరారు. సముద్ర తీర మత్స్యకారులకు గృహాలు నిర్మించి ఆదుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ నివేశన స్థలాలు, వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని కోరారు. చేనేత వస్త్ర నిల్వలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. సిపిఎం చీరాల డివిజన్ కార్యదర్శి నలతోటి బాబూరావు, సిపిఎం నాయకులు మాచ్చ అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.


జువ్వలపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు

కొల్లూరు : సిపిఎం ప్రజారక్షణ భేరి రాష్ట్ర బస్సు యాత్రను ఈనెల 8న భట్టిప్రోలు వస్తున్న సందర్భంగా జరిగే సభను జయప్రదం చేయాలని జువ్వలపాలెం గ్రామంలో ఆదివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ వ్యవసాయానికి సాగునీళ్లు ఇచ్చి తక్షణం రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, మండవ రంగారావు, జలచంద్రుడు పాల్గొన్నారు.


వెల్లటూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు

భట్టిప్రోలు : వేమూరు నియోజకవర్గంలోని వెల్లటూరు గ్రామంలో సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం కరపత్రాలు పంపిణీ చేశారు. బస్సు యాత్ర ఈనెల 8న భట్టిప్రోలు రానున్న దృష్ట్యా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. యాత్రలో భాగంగా స్థానిక రథం సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు టి కృష్ణ మోహన్, స్థానిక నాయకులు జి సుధాకర్, ఎం సత్యనారాయణ, పి మనోజ్, కె రామస్వామి పాల్గొన్నారు.


మేదరమెట్లలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

మేదరమెట్ల : సిపిఎం ప్రజారక్షణ భేరి రాష్ట్ర బస్సు యాత్ర ఈనెల 7న కొరిసపాడు మండలానికి వస్తుందని సిపిఎం నాయకులు తెలిపారు. మండలంలోని ప్రాసంగులపాడులో ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆదివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభకు అధికంగా ప్రజలు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సావా కోటేశ్వరరావు, కంచర్ల సురేష్, చావ లక్ష్మణరావు, నందికోలు రామారావు, కంచర్ల నాగరాజ్, కంచర్ల సుధాకర్, కంచర్ల హరిబాబు పాల్గొన్నారు.


మార్టూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు

మార్టూరు రూరల్ : సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరంగసభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని పలు ప్రాంతాల్లో సిపిఎం జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీచేశారు. ఈ నెల 7న అద్దంకిలో, 8న పర్చూరులో బస్సు యాత్ర సభలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు, గఫూర్ పాల్గొన్నారు.


ఇంకొల్లులో మాట్లాడుతున్న సిపిఎం నేతల జి ప్రతాప్

ఇంకొల్లు రూరల్ : ప్రజారక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాబూరావు కోరారు. ప్రజారక్షణ భేరి జీబు యాత్ర ఆదివారం ఇంకొల్లు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8న ఉదయం చీరాల గడియార స్తంభం వద్ద బహిరంగ సభ జరుగు తుందని అన్నారు. బహిరంగ సభలో మాజీ ఎంఎల్ఎ ఎంఎ గఫూర్, రాష్ట్ర నాయకురాలు డి రమాదేవి, వి కృష్ణయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పి కొండయ్య, సిఐటియు నాయకులు జి ప్రతాప్, సిపిఎం మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎం సూర్య ప్రకాష్ రావు డిమాండ్ చేశారు. సెలవుల రోజుల్లో, సాధారణ రోజుల్లో కాలపరిమితి మించి పాఠశాలలు నిర్వహించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. దీంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మౌలిక సదుపాయాలు, భద్రత ప్రమాణాలు, తరగతి గదుల్లో కనీస వసతులు కల్పించడం లేదన్నారు. తక్షణమే పట్టణంలో నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఉదయం7 నుంచి సాయంత్రం 8గంటల వరకు విద్యా సంస్థను నడుపుతున్నారని అన్నారు. ఇలాంటి యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆదివారం, సెలవు దినాల్లో ప్రవేటు పాఠశాలలకు సెలవు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు తులసీరామ్, వై నవీన్ కుమార్, న్నాయకులు ప్రవీణ్, చందు, హేమ, భవాని పాల్గొన్నారు.



సెలవు రోజుల్లో పాఠశాలలు వద్దంటూ ఎస్ఎఫ్ఐ నిరసన

మీడియాపై దాడిచేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కృషి చేసే జర్నలిస్టులపై దాడులకు తెగబడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు కోరారు. వైసిపి సాధికార యాత్ర సభలో గుంటూరు పట్టణంలో ఆంధ్రజ్యోతి, ఈనాడు ఫోటోగ్రాఫర్లపై దాడి చేయడానని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దారు చిన్నం సుధారాణికి వినతి పత్రం అందజేశారు. ప్రెస్ క్లబ్ జిల్లా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ తక్షణమే దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే జర్నలిస్టులపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో షేక్ మహబూబ్ సుభాని, గౌరవాధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు, పరిస వెంకట్, బడుగు కృష్ణ, దండమూడి మరియుదాసు, తన్నీరు గోపి, విన్నకోట శ్రీనివాసరావు, జోగి సువర్ణరాజు, యాశం రాజ రమేష్, కొటికలపూడి జయరాం, బండ్రెడ్డి గోపి పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు


గడప గడపకు కార్యక్రమంలో మోపిదేవి వెంకటరమణారావు

ప్రతి ఇంటికీ సంక్షేమం : మోపిదేవి

ప్రజాశక్తి - నగరం

ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. నగరం పంచాయతీలో ఆదివారం గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎస్టీ కాలనీలో నివసించే బేడా, బుడగ జంగాలకు కుల ధ్రువీకరణ పత్రాలు లేని తెలిపారు. దీని కారణంగా పెన్షన్లు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావడంలేదని తెలిపారు. స్మశాన వాటిక, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాలని విన్నవించుకున్నారు. స్పందించిన ఎంపీ మోపిదేవి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను సీఎం జగన్ మోహన్ రెడ్డి నూటికి నూరు శాతం నెరవేర్చరని చెప్పారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ కాలనీలో చర్చి అభివృద్ధికి రూ.50వేల విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీ కృష్ణయ్య, సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, ఎంపిటిసి వెంకటేశ్వరావు, పీఏసీఎస్ చైర్మన్ మత్తిరవి, జెడ్పిటిసి నాగమణి, నిజాంపట్నం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

'ప్రజా రక్షణభేరి' సభను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి-మార్కాపురం

ఈ నెల నవంబర్ 15వ తేదీన విజయవాడలో జరుగు ప్రజా రక్షణ భేరి ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి కోరారు. స్థానిక సిపిఎం ప్రాంతీయ కార్యాలయంలో మార్కాపురం డివిజన్ కమిటీ కార్యకర్తల సమావేశం శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం దేశంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. కార్పొరేట్ అనుకూల విధానాల అవలంబిస్తున్నారని విమర్శించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు తదితర రంగాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ కారు చౌకగా కార్పొరేట్లకు అమ్మకం పెట్టారన్నారు. ప్రభుత్వ రంగాన్ని రక్షించాలని, మతోన్మాద చర్యలను నిరసిస్తూ ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరగబోవు ప్రజా రక్షణ భేరి ర్యాలీతో పాటు బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలకు భిన్నంగా శాస్త్రీయమైన ప్రజా ప్రణాళికను సిపిఎం విడుదల చేసిందని అన్నారు. మార్కాపురం డివిజన్‌లోని అన్ని మండలాల్లోని ప్రజలకు వివరిస్తూ ప్రచార సభలు నిర్వహించాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మార్కాపురం పట్టణ కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య,



మాట్లాడుతున్న జివి కొండారెడ్డి

మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, సిపిఎం మార్కాపురం నాయకులు డికెఎం రఫీ, పందీటి రూబెన్, బి.కాశయ్య, దర్శి సారా, దొడ్డా సుబ్బారెడ్డి, గోపిదేశి మల్లయ్య, కాసు వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** ఈ నెల 15వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో ప్రజారక్షణ భేరి భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభలో పార్టీ సభ్యులు ప్రజలందరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని సిపిఎం గిద్దలూరు డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో డివిఎన్ మూర్తి అధ్యక్షతన సిపిఎం గిద్దలూరు డివిజన్ కమిటీ సమావేశము ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య పాల్గొని మాట్లాడుతూ అసమానతలేని ఆంధ్రప్రదేశ్ సాధించాలంటే సిపిఎం పార్టీ 32 అంశాల ప్రజా ప్రణాళికను బహిరంగ సభలో ప్రకటన చేయబోతుందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాల కాలంలో కనీసం 100 మందికి కూడా ఉపాధి చూపించే ఒక్క పరిశ్రమను కూడా ఆంధ్రప్రదేశ్‌కు తీసుకు రాలేదన్నారు. సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రక్షణ భేరి ప్రచారం చేస్తూ 32 అంశాల ప్రణాళికను రిలీజ్ చేస్తున్నారు. అనంతరం సభకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు టి ఆవులయ్య, బి పూర్ణ, బి నరసింహులు, డి తామసు, వై రమేశ్, రామకృష్ణ, ఎస్‌కె అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సిపిఎం విధానాలే ప్రత్యామ్నాయం అని ఆ పార్టీ టంగుటూరు మండల కన్వీనర్ వేశపోగు మోజెస్ అన్నారు. ఆదివారం ఈ మేరకు ప్రజారక్షణ ప్రచార బస్సు యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు టంగుటూరు పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోజెస్ మాట్లాడుతూ సిపిఎం చేపట్టిన బస్సు యాత్ర ఈ నెల 7వ తేదీన ఉదయం 8 గంటలకు జరుగుమల్లి మండలం చిరికూరపాడు గ్రామానికి చేరుకుంటుందని చెప్పారు. బస్సు యాత్ర కామేపల్లి, కొండేపి, సంతనూతలపాడు మీదుగా ఒంగోలు చేరుకుంటుందన్నారు. యాత్ర ముగింపు సందర్భంగా విజయవాడలో ఈ నెల 15వ తేదీన జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేసే విధంగా నాయకులు కృషి చేయాలని మోజెస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టంగుటూరి వెంకట్రావు, కొల్లాబత్తిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని పోలింగ్ కేంద్రాలను కొండేపి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నారదముని ఆదివారం పరిశీలించారు. మూలగుంటపాడు గ్రామ పంచాయతీలోని పానుగోటివారిపాలెం వద్ద పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి శని ఆదివారాల్లో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో వచ్చిన ఓట్ల దరఖాస్తులు, చేర్పులు మార్పులు విషయంపై అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల పాటు బిఎల్‌ఓలు పోలింగ్ కేంద్రాల్లో ఉండి పని చేయటం ప్రజలకు బాగా ఉపయోగపడిందని ఆయన వివరించారు. వీరి వెంట తహశీల్దారు సిహెచ్ ఉష తదితరులు ఉన్నారు.

స్పెషల్ క్యాంపెయిన్‌ను తనిఖీ చేసిన ఉప కలెక్టర్



ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న ఉప కలెక్టర్ సేదు మాధవన్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను డిసెంబర్ 9వ తారీఖు వరకు దాఖలు చేయవచ్చునని మార్కాపురం ఉప కలెక్టర్, మార్కాపురం నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి సేదు మాధవన్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని రాయవరం గ్రామంలో గల పోలింగ్ కేంద్రం 108 ,109లో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప కలెక్టర్, ఈ.ఆర్‌ఓ సేదు మాధవన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2004లో భాగంగా గత నెల 27వ తేదీన ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించామన్నారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 2 లక్షల 10వేల మంది ఓటర్లు ఉన్నారన్నారు. కొత్తగా ఓటర్లు నమోదు కోసం ఫారం-6 నమోదైన ఓటర్లు అభ్యంతరాలకు ఫారం -7 చిరునామా మార్పు ఇతర సవరణల కోసం ఫారం -8 దరఖాస్తులను ఆన్లైన్ పోర్టల్ ఇన్ వెబ్సైట్ ద్వారా లేదా నేరుగా బూత్ లెవెల్ అధికారులకు గాని, తహశీల్దార్ కార్యాలయంలో గాని, ఉప కలెక్టర్ కార్యాలయంలో గాని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం తహశీల్దార్ డి. మంజునాథరెడ్డి, వీఆర్వోలు, బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు

మందుగుండు సామగ్రి తయారీకి లైసెన్సు తప్పనిసరి : ఎఎస్‌పి

ప్రజాశక్తి-మద్దిపాడు

లైసెన్సు లేకుండా మందుగుండు సామగ్రి తయారు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఒంగోలు అడిషనల్ ఎస్‌పి నాగేశ్వరరావు హెచ్చరించారు. మండల కేంద్రమైన మద్దిపాడులో మందుగుండు సామగ్రి తయారీ కేంద్రాన్ని ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. దుర్గా నరసింహ ఫైర్ వర్క్స్‌లో దీపావళి మందులు తయారు చేస్తుండగా స్టాక్ బుక్, క్రాకర్స్, సేఫ్టీ అంశాలు లైసెన్సు పరిశీలించారు. ప్రమాద సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. తయారీ కేంద్రంలో చిన్న పిల్లలు లేకుండా చూడాలన్నారు. పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రమాద బీమా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆయన వెంట డిఎస్పి నారాయణస్వామి రెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ కే శ్రీనివాసులు రెడ్డి, మద్దిపాడు ఎస్సై శ్రీకాంత్, ఎమ్మార్వో రజిని కుమారి, సిబ్బంది ఉన్నారు.

వైసిపి అవినీతి ఊబిలో కూరుకుపోయింది : కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

వైసీపీ ప్రభుత్వం అవినీతి ఊబిలో కూరుకుపోయిందని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆరోపించారు. ఆదివారం మార్కాపురం మున్సిపాలిటీలోని 11వ వార్డులో "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలను కందుల పలకరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. అనంతరం కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకులు ఇసుక మాఫియా, మద్యం మాఫియా, సిమెంట్ మాఫియా, మట్టి మాఫియాగా తయారై ప్రజల



కరపత్రాలను పంపిణీ చేస్తున్న కందుల నారాయణరెడ్డి

పాలిట జలగల్లా పట్టి పీడిస్తున్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య, నాయకులు సయ్యద్ గఫార్, డి.మస్తానయ్య పాల్గొన్నారు. **వెలిగండ్ల :** తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజలకు ఉచితంగా ఇసుక ఇస్తే కుంభకోణాలకు పాల్పడ్డారంటూ చంద్రబాబు నాయుడుపై కేసులు పెట్టడం అమానుషమని టిడిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి విమర్శించారు. ఆదివారం గన్నవరం గ్రామంలో టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, కొండు భాస్కరరెడ్డి, శివ, కాశిరెడ్డి, గురుస్వామి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వికలాంగులకు, అనాథలకు వితరణ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని పలువురు వికలాంగులు, అనాథలకు రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదలకు సాయం అందించడంలో ముందుంటారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎందరికో అండగా నిలిచారన్నారు. అనంతరం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వనజాక్షి చెన్నారెడ్డికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, కుందూరు రమణారెడ్డి, ఆర్‌వి సుబ్బారెడ్డి, గొలమారి కాశిరెడ్డి, కందుల లక్ష్మీరెడ్డి, రావి చెంచిరెడ్డి, గోగిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, కందుల బలరామిరెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, రామకష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు శిశువుల జననం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కుటుంబాన్ని ఆరోగ్య శ్రీస్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదల అశోక్ బాబు ఆదివారం పరామర్శించారు. పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న మార్తాల వెంకటలక్ష్మి, శ్రీనివాసరెడ్డి దంపతులు తోపుడు బండిపై గాజులు అమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. చాలాకాలం తరువాత గర్భం దాల్చిన వెంకటలక్ష్మికి ప్రసవం కష్టం కావటంతో గత నెలలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స ద్వారా ముగ్గురు శిశువులు



ముగ్గురు శిశువులతో తల్లిదండ్రులు, ఆరోగ్యశ్రీ అధికారి అశోక్‌బాబు

1.7 కేజీల తక్కువ బరువుతో జన్మించారు. ఆర్థిక స్థోమత లేని వెంకటలక్ష్మి ఒంగోలులోని అమ్మ హాస్పిటల్‌లో నెలరోజులపాటు ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందించారు. గత రెండు వారాల క్రితం హాస్పిటల్లో నుంచి డిశ్చార్జ్ అయిన కుటుంబాన్ని ఏపీ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు సందర్శించిన ఏ వైద్య సహాయం కావాలన్నా ఫోన్ ద్వారా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. పేదరికంలో ఉన్న తమకు రూ.25 లక్షల వ్యయంతో కూడిన వైద్యం ప్రభుత్వం ఉచితంగా అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శిశువులు ప్రస్తుతం 2 కిలోలు బరువుతో ఉన్నారని తెలిపారు.

సిపిఎం ప్రత్యామ్నాయ విధానాలు మేలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సిపిఎం సూచించే ప్రత్యామ్నాయ విధానాలు వ్యవసాయ రంగానికి మేలు చేకూరుస్తాయని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ సూచించే ప్రత్యామ్నాయ విధానాలను ప్రజలకు వివరించి చెప్పేందుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుం బిగించారు. ఆదివారం మండలంలోని కోవిలంపాడు, కంభంపాడు, చింతపూడి, ఆర్వేపల్లి, కే అగ్రహారం పంచాయతీలలో ప్రజలను, రైతులను కలుసుకుని ప్రత్యామ్నాయ విధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం పూర్తిగా దెబ్బతినడంతో జీవనోపాధి కోసం రైతులందరూ వలసలు పోయారని అన్నారు. వ్యవసాయం అనేది మన సంస్కృతిలో ఒక భాగం కనుక వ్యవసాయ రంగం తిరిగి నిలబడాలంటే సిపిఎం సూచించే ప్రత్యామ్నాయ విధానాలే సరైనవని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, రైతులకు ఉచిత విద్యుత్తు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. స్వామినాథన్, జయతీఘోష్, రాధాకృష్ణ కమిషన్ల సిఫారసులు అమలు చేస్తే వ్యవసాయ రంగం తిరిగి అభివృద్ధిలోకి వస్తుందని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించడం ద్వారా వలసలు అరికట్టవచ్చునని పేర్కొన్నారు. ఎఫ్‌సిఐ ద్వారా ధాన్యం సేకరించే పద్ధతి ప్రభుత్వాలు తీసుకువస్తే రైతులకు, వినియోగదారులకు ఇద్దరికీ మేలు జరుగుతుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు రెండు ఎకరాల చొప్పున భూమిని పంపిణీ చేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పరిశ్రమలు, గనులు, రైల్వే, రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులే కాక ఆహార ధాన్యాల వ్యాపారం కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని, ఈ విధానాన్ని రైతులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బక్కా జేసురత్నం, వై ముసలయ్య, పి ఆంటోని తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ విధానాలను రైతులకు వివరిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు

దొనకొండ: రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కలవరపెడుతున్నాయని, ఎవరో వచ్చి ఉద్ధరిస్తారని ఎదురు చూసే కన్నా రాష్ట్ర భవిష్యత్తును సక్రమ మార్గాన నడిపేందుకు ప్రజలు ఐక్యంగా ఉద్యమించే సమయం ఆసన్నమైందని సీపీఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీన విజయ వాడలో సీపీఎం నేతృత్వంలో చేపట్టే ప్రజా రక్షణ భేరి కార్యక్రమం విజయవంతం నిమిత్తం ఆదివారం దొనకొండ లో కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తవుతున్నా విభజన హామీలలో ఏ ఒక్కటీ అమలు కాలేదని, రాష్ట్ర ప్రజలను నిలువునా మోసగించిన బిజెపీ అంతటితో ఆగకుండా రాష్ట్ర అభివృద్ధికి గుండె లాంటి విశాఖ ఉక్కును తెగనమ్మేయటానికి సిద్ధపడిందని విమర్శించారు. బిజెపీ పాలనలో మొత్తం దేశం అస్తవ్యస్తంగా తయారైందని, బిజెపీ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో మైనార్టీలకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. మహిళలను నడిరోడ్డు మీద నగ్నంగా ఊరేగిస్తూ సిగ్గులేకుండా అదేదో తమ ఘనత అన్నట్లు విర్రవీగుతున్న వారిని మోడీ ప్రభుత్వం సమర్థిస్తోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు రాజధాని నిర్మాణం పూర్తిచేయటం చేతకాక వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల జపం చేస్తున్నాడన్నారు. ఎంతసేపు నవరత్నాల గురించే తప్ప పెరిగే ధరలు,



దొనకొండ మండలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

నిరుద్యోగం, కరువు ఈ ప్రభుత్వానికి కనిపించటం లేదని అన్నారు. సీపీఎం చేపట్టే ప్రజా రక్షణ భేరి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కె అనీల్, సంతోష్‌కుమార్, కిరణ్‌కుమార్, శ్రీకాంత్, బెల్లం ప్రసాద్, అచ్చయ్య పాల్గొన్నారు.

పామూరు: సిపిఎం ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజా రక్షణ భేరిని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. సిపిఎం పామూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ప్రత్యేక హోదా ఇస్తామని రాష్ట్ర ప్రజల్ని నమ్మించిన కేంద్ర ప్రభుత్వం ప్రజలను నిలువునా ముంచిందని పేర్కొన్నారు. బిజెపి విధానాల వల్ల మొత్తం దేశమే అస్తవ్యస్తంగా తయారయిందని అన్నారు. అన్నదమ్ముల్లా సమైక్యంగా మెలగాల్సిన ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన పార్టీలు బిజెపికి వంత పాడుతూ ఈ విధానాలను సమర్థిస్తూ రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ సమయంలో ప్రజా సమస్యలను అజెండాగా మార్చి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోవాలని అందుకు సిపిఎం ప్రజా రక్షణ పేరుతో రాష్ట్ర ప్రజలు చైతన్యవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రలు ప్రచార జాతర విస్తతంగా ప్రజల్లో ఈ విధానాలు ఎండగట్టడానికి ప్రజలు పోరాటాలకు అండదండలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, సిహెచ్ వెంకటేశ్వర్లు, శీను, నరసింహారావు, అల్లాబక్షు, మహదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేయిస్తున్న సిఎం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

నా ఎస్సీ, నా బిసి సోదరులు అంటూనే దళితులపై దాడులు చేయిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు రాబోయే రోజులలో తగిన గుణపాఠం చెప్పాలని హనుమంతునిపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం హనుమంతునిపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమంగా అరెస్టు చేయించారని అన్నారు.

పోలీస్ స్టేషన్లో ఉన్న వెంకటరమణను సీఐ కత్తి శ్రీనివాసులు చేతులు కట్టేసి, నోటికి గుడ్డ కట్టి ఛాతీ మీద, రొమ్ము మీద, బీర్జాల మీద బూటు కాలుతో తన్ని చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిని ఖండిస్తూ హనుమంతునిపాడులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దళిత, బహుజనులపైన వైసీపీ ప్రభుత్వంలో దాడులు ఎక్కువయ్యాయని, ప్రజాప్రతినిధులు సైతం దళితులపైన దాడులకు ప్రేరేపిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో దళితుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని దళితుల ఎదుగుదలను అడ్డుకుంటున్నారని అన్నారు. గతంలో చంద్ర బాబు దళితులకు ఎన్నో ప్రోత్సాహాలిచ్చి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, బాలసాని కోటయ్య, మాసపోగు ఎర్రయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కందుల వెంకటసుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, ఎస్‌కే కాసింవలి తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన

డివైఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కనిగిరి

డివైఎఫ్‌ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధుల ఆశ్రమం దగ్గర ఉన్న కాలనీలో డివైఎఫ్‌ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డివైఎఫ్‌ఐ కనిగిరి పట్టణ కార్యదర్శి పి నరేంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, నాయకులు జి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 1980వ సంవత్సరం పంజాబ్ రాష్ట్రం లోని లూథియానా నగరంలో అందరికీ విద్య, ఉపాధి కావాలంటూ ఏర్పాటైన డివైఎఫ్‌ఐ నేడు దేశంలోనే 2.10 కోట్ల సభ్యత్వంతో అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందని తెలిపారు. యువతకు ఉపాధి కావాలంటూ అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని తెలిపారు. కనిగిరిలో నిమ్స్ ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ



డివైఎఫ్‌ఐ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

హాస్పటల్‌లో సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేసి స్థానిక ప్రజానీకానికి వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ కనిగిరి పట్టణ నాయకులు ఆర్ శివ, ఎం శ్రీను, ఐ నారాయణ, పి హజరత్, మల్లికార్జున, టోపీ వలి, అనిల్, ధర్మయ్య, మాల్యాద్రి మహిళా సంఘం నాయకులు ప్రసన్న, శాంతకుమారి, వెంకటమ్మ, షమీల, ఎలిశమ్మ, రత్తమ్మ పాల్గొన్నారు.

విలేకరి చైతన్యకు పలువురి నివాళి

ప్రజాశక్తి-దర్శి

ఆర్‌టీవీ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ముద్దు చైతన్య(37) శనివారం బ్రెయిన్ స్ట్రోక్‌తో రాజమండ్రిలో మృతిచెందారు. ఆయన మృత దేహాన్ని దర్శిలో ఉంచారు. మృతునికి భార్య, ఏడేళ్ల కుమారుడు ఉన్నారు. ఈ సందర్భంగా మృతదేహానికి ఆర్‌టీవీ రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణమోహన్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు, స్థానిక ఏఎంసీ చైర్మన్ షేక్ షకీల, మిల్లర్ బుజ్జి, వైసీపీ నాయకులు దేవప్రసాద్, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కేవీ పిచ్చయ్య, పలువురు విలేకర్లు నివాళులర్పించారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న టిడిపి శ్రేణులు

దళితులపై దాడులకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కనిగిరి

నందిగామ, పుంగనూరుల్లో దళితులపై జరిగిన దాడులను ఖండిస్తూ కనిగిరి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుల్లా బాలబాబు ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నిరసన తెలిపారు. దళితులపై దాడులకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకట్‌రెడ్డి, షేక్ అహ్మద్, వివి మనోహర్ రావు, చింతలపూడి తిరుపాలు, పాలూరి సత్యం, రిజ్వాన్, జాన్సన్, కరాటే మధు, ఆలీసు, మోజేసు, బ్రాక్, రూబేను తదితరులు పాల్గొన్నారు.

'రైతు గర్జన'ను జయప్రదం చేయండి

- పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ 11 గంటలకు చలో కర్నూల్ కలెక్టరేట్, రైతు గర్జన, భారీ ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిసిసి సభ్యులు పిల్లి వెంకటేశ్వరరెడ్డి కోరారు. రైతుల ఆత్మహత్యలు, ఆంధ్రప్రదేశ్ రైతాంగ ఇబ్బందులు, రైతాంగ సమస్యలైన వ్యవసాయ రుణాలు, సాగునీటి వనరుల లభ్యత, ఎరువులు, పురుగుమందు ధరల పెరుగుదల, వ్యవసాయ రంగానికి సంబంధించిన సబ్సిడీలు, నాణ్యమైన విత్తనాల సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్, ప్రతి ఏటా పెరుగుతున్న బీడు భూములు, కరువు ప్రభావిత ప్రాంతాలు, డ్రిప్ ఇరిగేషన్, క్రాప్ హాలిడేస్ తదితర సమస్యలపై మహా ప్రదర్శన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ప్రస్తుత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ రెవెన్యూ, వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొంటున్నారన్నారు. కనిగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, రైతులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

వచ్చే నెల 9 వరకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-పీసీపల్లి



ఓటరు నమోదు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీవో

పిసిపల్లి ఓటరు నమోదు కేంద్రాలను కనిగిరి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ ఆదివారం తనిఖీ చేశారు. మండలంలోని పెద అలవలపాడు, మారెళ్ల, పిసిపల్లి, పెదవరి మడుగు, పెద ఇర్లపాడు, గుంటుపల్లి కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదులో ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని బిఎల్‌ఓలను హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ 9వ తేదీ లోపు అర్హులైన వారు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వీరి వెంట పీసీపల్లి తహాశీల్దారు కే ప్రవీణ్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దారు రమేష్, బూత్ లెవెల్ ఆఫీసర్లు, వీఆర్వోలు ఉన్నారు.

టిడిపి పాలనతోనే రాష్ట్రంలో స్వర్ణయుగం



చీరలు పంపిణీ చేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలో స్వర్ణ యుగం టిడిపి పాలనతోనే సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని రెండు, మూడు వార్డుల్లో ఇంటింటికి టిడిపి, మీ మాట - నా బాట కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అమలు చేసే పథకాలను వివచింరాఉ. మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, టిడిపి విధానాలను తెలిపే కరపత్రాన్ని అందజేశారు. టిడిపి ప్రభుత్వంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాలు అమలు చేశారని గుర్తు చేశారు. తిరిగి అధికారంలోకి వచ్చాక మహిళాశక్తి తో మహిళల జీవితాల్లో వెలుగులు నింపే పథకాలను టిడిపి ప్రవేశపెడుతుందన్నారు. సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రానికి చంద్రబాబు పరిపాలనా దక్షత, విజన్ నేడు అత్యంత అవసరం అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కరెంట్ చార్జీలు, చెత్త పన్ను వేయడంతో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. ఓటుతోనే వైసీపీకి బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సలగల రాజశేఖర్ బాబు, గొల్లపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, యలవల వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకటేశ్వరరావు, పరిశా రమేష్ గౌడ్, బొడ్డు గోవిందు, ఉప్పాల శ్రీనివాసరావు, భావన్నారాయణ, ఫరీద్ మస్తాన్, మనం శ్రీనివాసరావు, తాతా చిన్నబాబు, ఆంద్రేయ, అంకాల శ్రీనివాసరావు, షాకా, హనుమాన్, జి సీతారామయ్య, సీత, సోముల ప్రసాద్, సందు సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్, ముసలయ్య, పల్లం జీవన్ పాల్గొన్నారు.

మెదరమెట్ల : బాబు షురిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ఎఎంల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆదివారం మండలంలోని బొడ్డువానిపాలెంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే పదకాలను వివరించారు. మహాశక్తి పథకం ద్వారా 18నుండి 59సంవత్సరాల లోపు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, తల్లికి వందనం ద్వారా రూ.15వేలు, నిరుద్యోగ భృతి, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతులకు ఏడాదికి రూ.20వేలు, ఇంటింటికి కుళాయిలు వంటి పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గండే ఎస్కేలు, చింతం సుబ్బారావు, ఓగురి అరవింద్ పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్



అవార్డు అందుకుంటున్న ఆంగ్ల ఉపాధ్యాయులు హరికృష్ణ

హరికృష్ణకు అవార్డు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పచ్చారు హరికృష్ణకు ఇస్మా ఎగ్జాంప్లరి వార్డు లభించింది. విజయవాడ క్లబ్బులో ఆయనకు ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డును ఆదివారం అందజేశారు. ఆయన ఈపాటికే ప్రపంచంలో అన్ని దేశాలకుపైగా ఆంగ్ల ఉపాధ్యాయులు, విద్యార్ధులతో ఐలవరం పాఠశాల విద్యార్థులతో స్కైప్ ద్వారా ఇంటరాక్షన్ చేస్తుంటారు. దీనిలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా అందించనున్న గ్లోబల్ టీచర్ అవార్డ్స్ ఎంపికలో టాప్ 50మంది జాబితాలో కూడా ఉండటం విశేషం. హరికృష్ణ విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధనల దృష్ట్యా ఇస్మా ఆధ్వర్యంలో అవార్డును ప్రధానం చేసి సత్కరించారు. కార్యక్రమంలో ఇస్మా ప్రెసిడెంట్ శ్రీకాంత్, కార్యదర్శి ఫాదర్ భరత్, తులసి ప్రసాద్, సీఈఒ బ్రహ్మం, విష్ణు కార్తీక్(ఢిల్లీ), వర్ధన్ కాబ్రా (సూరత్), వివిధ రాష్ట్రాల మేనేజ్మెంట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.



ఐసియు ప్రారంభిస్తున్న క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు

లైఫ్ మల్టీ స్పెషాలిటిలో స్మార్ట్ ఐసియు ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

పట్టణ ప్రజలకు అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి సేవా భావంతో పనిచేయాలనే సంకల్పంతో లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేసినట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం అవంతి అన్నారు. స్థానిక ఏరియా ప్రభుత్వ వైద్యశాల రహదారిలో లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ ఐసీయును భారత క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు ఆదివారం ప్రారంభించారు. వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రికెట్ అభిమానులు అంబటితో సెల్ఫీలు దిగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీంతో కొద్దిసేపు ఆయన సందడి చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సజ్జా రవీంద్రబాబు, డాక్టర్ సజ్జా హేమలత, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ శ్రీదేవి, సెక్రెటరీ డాక్టర్ పి శ్రీకాంత్, డాక్టర్ టి రవిప్రసాద్, డాక్టర్ రమణ, డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, డాక్టర్ విజయమ్మ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న టిడిపి నేతలు

అంబేద్కర్ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి - చీరాల

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ వైసిపి దళిత, బలహీన వర్గాలు, మైనార్టీలపై దాడులు, హత్యలు చేస్తున్న నిందితులను వెంటనే శిక్షించాలని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. వైసిపి దాడులను ఖండిస్తూ స్థానిక కారంచేడు గేటు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఆదివారం అందజేశారు. అనంతరం 21వ వార్డులో భవిష్యత్తుకు గ్యారంటీ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. కార్యక్రమంలో అనపర్తి రత్నబాబు, కాగిత ఆంటోనీ, యాతం విజయ్, మాజీ సర్పంచులు దుడ్డు రూపవతి, నాసిక వీరభద్రయ్య, గజివల్లి వినయ్ కుమార్, గజివల్లి సాయికుమార్, గంజి పురుషోత్తం, కౌతరపు జనార్ధన్, కె రజిని, జనసేన నాయకులు రావూరి బాలాజీ, నందం లావణ్య, బాబు, షేక్ ధరీషా, ఎస్కె రబ్బానీ పాల్గొన్నారు.

పేదల సమస్యలు పట్టించుకోని జగన్‌రెడ్డి

వికలాంగుడికి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండమంజులూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఇంటింటికి తిరుగుతూ దళిత కాలనీలోని కొలకలూరి ప్రభాకర్ ఇంటికి వెళ్ళాడు. అక్కడ ప్రభాకర్ దుస్థితి చూసి రవికుమార్ చెల్లించిపోయాడు. షుగర్ వ్యాధి వలన ఏడు నెలల క్రితం ప్రభాకర్‌కు వైద్యులు కాలు తొలగించారు. కూలీ పనులు చేసుకుంటూ జీవించే కుటుంబం ఒకసారిగా కుంటు పడింది. కుటుంబాన్ని పోషించే అతను మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం అయోమయంలో పడిపోయింది. కుమార్తె పెళ్లికి తీసుకొచ్చిన అప్పులు, కుటుంబ పోషణకు తీసుకున్న అప్పులు, ఆ కుటుంబాన్ని కాలు ముందుకు కదపనీయటం లేదు. వికలాంగుల కోటాలో పెన్షన్‌కు దరఖాస్తు చేసుకుందామంటే సాంకేతికపరమైన నిబంధనలను అడ్డు వస్తున్నాయని తెలిపారు. పెన్షన్‌పై ఆశలు వదులు కున్నానని తన ఇంటికి వచ్చిన గొట్టిపాటి తో తన గోడును వెళ్ళబోసుకున్నాడు. తనకు ఏదైనా మార్గం చూపాలని గొట్టిపాటిని వేడుకున్నాడు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని మరిచిందని అన్నారు. కోటీశ్వరుల సంక్షేమానికే పాటుపడుతుందని ఆరోపించారు.



ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - పర్చూరు

రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంస నీయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు అన్నారు. స్థానిక వైఆర్ హైస్కూల్లో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అంథత్వ నివారణే లక్ష్యంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ వైద్య శిబిరానికి 523మంది హాజరు కాగా 324మందికి శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత క్యాంపుకు వచ్చిన వారికి రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. పురుషులకు మహిళలకు వేరువేరుగా కంటి వైద్య పరీక్షలు చేశారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి, నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, కొరటాల సురేష్, గ్రామ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకట కృష్ణ, సర్పంచ్ దాసి సుధారాణి, మానం హరిబాబు, కామేపల్లి హరిబాబూ, కొల్లా శివరాంప్రసాద్, తంగేళ్ల మల్లి కార్జున్, కొండ్రగుంట శివ, కాపు రవిచంద్ర, మక్కెన శేఖర్ బాబు, దేవతోటి నాగరాజు, కిరణ్, కొల్లా శ్రీనివాసరావు, కృష్ణ, రాజా, హుస్సేన్, రాముడు, శ్రీధర్ సాంబయ్య పాల్గొన్నారు.



కంటి వైద్యశిబిరం ప్రారంభిస్తున్న టిడిపి నేతలు

రజక మాన్యం స్థల విషయంలో ఉద్రిక్తత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రజకమాన్యానికు చెందిన వివాదాస్పద స్థలంలో కొంతమంది వ్యక్తులు ఫెన్సింగ్ రాళ్లు వేయడానికి రావడంతో రెండు వర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. పోలిసుల ప్రవేశంతో వివాదం సద్దుమణిగింది. ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జాతీయరహదారిని ఆనుకోని సర్వే నంబర్ 603-సిలో ఉన్న రజక మాన్యానికి చెందిన 4.40ఎకరాల భూమిలో కొన్ని ప్లాట్లను తాము కొన్నామంటూ ఆదివారం కొంతమంది వ్యక్తులు ఫెన్సింగ్ రాళ్లు తీసుకొని రావడంతో రజక వర్గానికి చెందిన వ్యక్తులు అడ్డుకున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య వివాదం ప్రారంభమైంది. ఆ స్థలం కోర్టులో తేలేదాక అందులోకి ఎవరు ప్రవేశించకూడదని పోలీసులు ఆంక్షలు విధించారు. సమాచారం అందుకున్నఎస్ఐ అక్కడకు చేరుకొని ఇరువర్గాలతో మాట్లాడారు. సమస్య కోర్టులో తేలేదాక భూమిలోకి ఎవరు వెళ్లకూడదని అన్నారు. ఎవరైనా పోలీస్ ఆంక్షలు అతిక్రమించి స్థల విషయంలో జోక్యం చేసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



డాక్టర్ జ్యోతిని సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

డాక్టర్ జ్యోతికి సన్మానం

ప్రజాశక్తి - ముండ్లమూరు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలుగా 2012 నుండి 2014 వరకు, 2019 నుండి 2023వరకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వాడపల్లి జ్యోతిని పిహెచ్‌సి ఆవరణలో ఆదివారం పూలమాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ వి జ్యోతికి అమలాపురం వైద్య కళాశాలలో ఎమ్మెస్ జనరల్ మెడిసిన్ సీటు రావడంతో ఉన్నత చదువులకి వెళ్తున్న సందర్భంగా ఆమెకు వీడ్కోలు సభ నిర్వహించారు. సభలో జడ్పిటిసి టి రత్నరాజు మాట్లాడుతూ డాక్టర్ జ్యోతి కరోనా సమయంలో కరోనా పేషంట్లకి కూడా సేవలు అందించారని గుర్తు చేశారు. డాక్టర్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పీజీ పూర్తి చేసి ప్రజలకు సేవలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మారెళ్ళ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సుమన్, డాక్టర్ మల్లెల జాస్మిన్, సిహెచ్ఓ తిరుమలరావు, హెల్త్ సూపర్వైజర్ సుబ్బారావు, హెల్త్ హెచ్‌వి కన్యాకుమారి పాల్గొన్నారు.



పోలింగ్ బూతులు పరిశీలిస్తున్న తహశీల్దారు బ్రహ్మయ్య

పోలింగ్ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు మేరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ సందర్భంగా ఇంకొల్లులోని పోలింగ్ స్టేషన్లను తహశీల్ధారు పి బ్రహ్మయ్య ఆదివారం పరిశీలించారు. 238, 240, 242, 243 పోలింగ్ బూత్‌లను సందర్శించి ఫారం-6, ఫారం-7, ఫారం -8పై ఆరా తీశారు. మండలంలో మొత్తం 54పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. రెండు రోజుల్లో క్లెయిమ్స్ ఫారం-6 లు 29, ఫారం-7లు 8, ఫారం-08 లు 09 మొత్తం 46వచ్చాయని తెలిపారు.

ఓటమి భయంతోనే చంద్రబాబుపై కేసులు


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-కొండపి

ఓటమి భయంతోనే టిడిపి అధినేత చంద్ర బాబుపై అక్రమ కేసులు బనాయించారని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. మండల పరిధిలోని గొడుగులపాలెం, దాసిరెడ్డిపాలెం గ్రామాలలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమంద నాయుడు, నాయకులు వసంతరావు, రావిపాటి సీతమ్మ, ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, బత్తుల నారాయణ స్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, బి.సోమయ్య, ఎన్.సుబ్బరామయ్య, కాలేషా, మహిళా నాయకురాలు బి.ప్రసన్నలక్ష్మి, మాజీ ఎంపిపి దేపూరి రత్తమ్మ పాల్గొన్నారు.

'దాచూరి' వైద్యశిబిరానికి విశేష స్పందన

1,446 మంది రోగులకు వైద్యసేవలు

పజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూలు ఆవరణలో ఆదివారం నిర్వహించిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 1.446 మంది రోగులకు వైద్యులు వైద్య సేవలను అందించారు. వైద్యశిబిరంలో డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ బి. హరిబాబు, డాక్టర్ ఎల్.రిచర్డ్స్, డాక్టర్ ఎస్.ధీరజ్, డాక్టర్ ఎస్. సందీప్ ప్రకాష్, డాక్టర్ జి. చైతన్య, డాక్టర్ శరత్, డాక్టర్ పి. చైతన్య, డాక్టర్ యం. శరత్ రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. చీమకుర్తికి చెందిన డాక్టర్ జవహర్ మెడికల్ క్యాంపు నిర్వహణకు రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకట్రావు మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వహణకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించిన డాక్టర్ జవహర్, శిబిరంలో పాల్గొన్న వైద్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ క్యాంపు సిబ్బంది, రోగులు, వారి బంధువులు పాల్గొన్నారు.


వైద్యశిబిరానికి వచ్చిన రోగులు


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

7 నుంచి శాస్త్రీయ దృక్పథ ప్రచారం

జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశవ్యాప్తంగా ఆలిండియా పీపుల్స్ సైన్స్, నెట్వర్క్(ఎఐపిఎస్ఎన్) సభ్య సైన్స్ సంస్థల అధ్వర్యంలో శాస్త్రవేత్తలు సివి.రామన్, మేరీ క్యూరీ జయంతి రోజైన ఈనెల 7 నుంచి జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28, 2024 వరకూ శాస్త్రీయ దృక్పథ ప్రచారం నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు తెలిపారు. ఒంగోలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సైంటిఫిక్ టెంపర్ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి జెవివి జిల్లా కోశాధికారి బి.తిరుపతయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యాలయాలు, గ్రామాలు, పట్టణాల్లో మూఢ విశ్వాసాలు, సూడో సైన్సు నిరోధించడం కోసం ఈశాస్త్ర ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెవివి జిల్లా గౌరవ సలహాదారుడు ఎవి.పుల్లారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏహెచ్ ప్రకారం పౌరులందరూ శాస్త్రీయ దక్పథం కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వాలు తదనుగుణంగా సమాజంలో,పౌరులందరిలో శాస్త్ర దక్పథాన్ని పెంపొందింప చేయడానికి కషి చేయాల్సి ఉంటుందన్నారు. డాక్టర్ యస్.సందీప్ ప్రకాశ్(ఆర్థోపెడిక్), డాక్టర్ జి.చైతన్య(ఫార్మకాలజీ) డాక్టర్ యం.శరత్(న్యూరాలజీ) మాట్లాడుతూ సమాజంలో మూఢ విశ్వాసాలు వివిధ రకాలుగా రూపాంతరం చెందుతూ విస్తరిస్తున్న ఈ తరుణంలో శాస్త్రీయ దక్పథ ప్రచారం అవసరం ఉందని, శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కషి అభినందనీయమన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ సైంటిఫిక్ టెంపర్ క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలన్నారు.ఈ సమావేశంలో జెవివి జిల్లా నాయకులు కె.సుబ్రహ్మణ్యం, కె.నారాయణ, ఎన్.వెంకటేశ్వరరావు, ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

ఏపీ గొర్రెలు మేకల పెంపకం దార్లసంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి

ప్రజాశక్తి- సంతనూతలపాడు

కరువు సహాయక చర్యలు చేపట్టి, గొర్రెలకు తాగునీరు,దాణా ఉచితంగా అందజేయాలని ఏపీ గొర్రెలు,. మేకల పెంపకం దార్లసంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మండల మహాసభ కొండరాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దబ్బాయి మాట్లాడుతూ మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. పశుగ్రాసం, తాగునీళ్ల కుంటలు ఎండిపోయినట్లు తెలిపారు. దీంతో జీవాలకు మేత, నీరు దొరికే పరిస్థితి లేదన్నారు. దీంతో గొర్రెల కాపరులు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు గుర్తించి నివారణా చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదేళ్లు కావస్తున్న పెంపకం దారులకు చేసిందేమీ లేదన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ పశు బీమా పథకం అమలు చేయడం లేదన్నారు. దీంతో కుక్కల దాడులు, ప్రమాదాలు, రోగాల వల్ల జీవాలు చనిపోవడంతో పెంపకం దారులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. గొర్రెలు, మేకల కాపురులకు రూ. 50 శాతం సబ్సిడీపై రుణాలు అందజేయాలన్నారు. కాపురకులకు 50 సంవత్సరాలకే పింఛను సౌకర్యం కల్పించాలని, మందులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని మహాసభ తీర్మానించింది. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా, ఎటి జనార్ధన్, కొండరాజు జయరాం, ఉపాధ్యక్షుడిగా యద్దనపూడి యల్లయ్య, సహాయ కార్యదర్శిగా కోనంకి అంజయ్య, మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరసుల వెంకటేశ్వర్లు, మాధవ్, రామయ్య, శ్రీను, .రామారావువెంకటరమణయ్య పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కిలారి పెద్దబ్బాయి

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి చేయూత

- ఆర్థిక భరోసా కోసం సంక్షేమ పథకాలు
- జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్

ముఖాముఖి



ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

మత్స్యకారుల సంక్షేమం కోసం, వారు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా జిల్లా మత్స్యశాఖ అధికారి పి. సురేష్ తెలిపారు. జిల్లాలో 74 కిలోమీటర్ల మేర సముద్రతీరం,65 మత్స్యకార గ్రామాలు ఉన్నట్లు తెలిపారు. వివిధ రకాల బోట్లు 3,250 ఉన్నాయన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేట సాగించే సమయంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం మత్స్యశాఖ కృషి చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాల గురించి జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్ ప్రజాశక్తి కి ముఖాముఖికి వివరించారు. అవన్నీ ఆయన మాటాల్లోనే...

నిజాంపట్నం,వాడరేవుల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం

జిల్లాలోని నిజాంపట్నం, చీరాల వాడరేవులో రూ.902 కోట్ల అంచనాలతో ఫిషింగ్ హార్బర్లు మంజూరయ్యాయి. నిజాంపట్నంలో హార్బర్ పనులు వేగంగా జరుగుతున్నాయి. వాడరేవులో నీటిపై తేలియాడే విధానంలో నిర్మించే ఫ్లోటింగ్ జెట్టీ తరహా ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి ఆమోదం లభించింది. సిఎం జగన్ గత మేలో శంకుస్థాపన చేశారు. టెండర్లు ఖరారు అయ్యాయి. త్వరలో పనులు ప్రారంభిస్తారు. ఒడ్డున చేపల వేలం కోసం ప్లాట్ ఫారాలు, ఐస్ ప్లాంట్, కోల్డ్ స్టోరేజీ యూనిట్, సోలార్ వ్యవస్థ, ఆయిల్ బంకు, పడవల మరమ్మతుల కోసం పెద్ద షెడ్లు అందుబాటులోకి వస్తాయి. ఒడ్డున చేపలు నిల్వ కేంద్రాలు, ప్లాట్‌ఫారాలు నిర్మిస్తారు. ఐస్ ఫ్యాక్టరీ,ఇతర అనుబంధ పరిశ్రమలు వస్తాయి. నిజాంపట్నం దిండి వద్ద 280 ఎకరాల్లో ఆక్వా పార్కు నిర్మాణం కోసం రూ.88 కోట్ల నిధులు మంజూరయ్యాయి.గత మేలో సిఎం శంకుస్థాపన చేశారు.

మత్యకారులకు అండగా ఎఫ్‌ఎఫ్‌పిఒల ఏర్పాటు

మత్స్యకారులకు అండగా ఉంటూ మత్స్యరంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఫిష్ ఫార్మర్స్ అండ్ ప్రొడ్యూసర్స్ అసోషియేషన్లను (ఎఫ్ఎఫ్‌పిఒ) ఏర్పాటు చేస్తున్నారు. కనీసం 10 మంది సభ్యులతో ఎఫ్ఎఫ్‌పిఒలను ఏర్పాటు చేస్తున్నారు. మత్స్యకారులు, ఆక్వా రైతులు సంఘాలుగా ఏర్పడం వల్ల ఒనగూరే ప్రయోజనాల గురించి తెలియజేస్తున్నారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా రానున్న నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులు కూడా ఎఫ్ఎఫ్‌పిఒలకు కేటాయిస్తారు .చేపలు, రొయ్యల సాగు, ప్రాసెసింగ్, అమ్మకం, మార్కెటింగ్‌లు ఎఫ్ఎఫ్‌పివోల ద్వారా చేపట్టడం వల్ల మత్స్యకారులు, ఆక్వా రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుంది. మత్స్యకారులు వేట అనంతరం సంపదను ఒడ్డుకు తెచ్చి అమ్మకాలు జరుపుకునేందుకు, వాటిని ఎండ పెట్టుకునేందుకు జిల్లాలో ఫిష్ లాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నారు.

ఫిష్ ఆంధ్రా బ్రాండ్ ద్వారా ఆక్వా ఉత్పత్తుల అమ్మకాలు

చేపల వినియోగాన్ని మరింత పెంచే చర్యల్లో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆక్వా హబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఫిష్ ఆంధ్రా బ్రాండ్ పేరుతో రిటైల్ షాపుల ఏర్పాటుకు సబ్సిడీతో రుణాలు ఇస్తున్నారు. జిల్లా లోని చీరాల, రేపల్లే, నిజాంపట్నంలో ఆక్వా హబ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. చేపల పెంపకం, అమ్మకాల పట్ల ఆసక్తి ఉన్న వారికి సబ్సిడీతో కూడిన రుణాలు ఇస్తున్నారు. స్వయం సహాయక సంఘాల్లోని మత్స్యకార మహిళలు, నిరుద్యోగ యువతకు రుణాలు ఇస్తున్నారు. ఆక్వా హబ్‌లలో ఆక్సిజన్ ప్లాంట్‌లు, కూలింగ్ సౌకర్యాలన్ని కల్పిస్తున్నారు. ఆక్వా హబ్‌ల నుంచి మార్కెట్లకు చేపలను రవాణా చేసేందుకు ఐస్ బాక్స్‌లతో కూడిన వాహనాలు అందజేస్తున్నారు.

వైఎస్ఆర్ బీమా అమలు

సముద్రంలో వేటకు వెళ్లిన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.10 లక్షలతో వైఎస్ఆర్ బీమాను అమలు చేస్తున్నారు.రూ.5 లక్షలు కార్మిక శాఖ, మరో రూ.5లక్షలు మత్స్యశాఖ ద్వారా అందజేస్తారు.

వేట విరామ సమయంలో భృతి

ప్రతి ఏడాది ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకూ సముద్రంలో చేపల వేట నిషేధం విధిస్తున్నారు. ఆ సమయాన్ని చేపల గుడ్లు పునరుత్పత్తి జరిగే సంధికాలంగా పిలుస్తారు.ఆ సమయంలో మత్స్యకారుల ఆర్థిక చేయూత కోసం రూ.10 వేల చొప్పున వేట నిషేధకాల భృతిని అందజేస్తున్నారు. వైఎస్ఆర్ మత్స్యకార పింఛను పథకం ద్వారా 50 సంవత్సరాలు పైబడిన మత్స్యకారులకు ప్రతినెలా పింఛను అందజేస్తున్నారు. జిల్లాలో 4,557 మంది మత్స్యకారులు పింఛను పొందుతున్నారు.